సాక్షి
నిజామాబాద్
మంగళవారం । 22 । జూలై । 2025



వే బిల్లు లేకుండా..

వే బిల్లు లేకుండా సరుకు రవాణా చేస్తున్న ట్రక్కును వాణిజ్య పన్నుల శాఖ అధికారులు పట్టుకుని డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఉంచారు.

- 8లో ▸



మహాకవి దాశరథి

దాశరథి కృష్ణమాచార్య మహాకవి అని తెలంగాణ సాంస్కృతిక సారథి ఛైర్‌పర్సన్ వెన్నెల అన్నారు.

- 8లో ▸

గరిష్టం/కనిష్టం
35.5 /24.2

వాతావరణం

ఉదయం ఆహ్లాదకరంగా ఉంటుంది. ఆకాశం మేఘావృతం అవుతుంది. అక్కడక్కడ ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశాలు ఉన్నాయి.

న్యూస్‌రీల్

మహిళ ఫిర్యాదుపై స్పందించిన సీపీ



ఖలీల్‌వాడి: నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం గేటు వద్ద ఓ మహిళ ఉండగా, సీపీ గమనించి ఆమె వద్దకు వచ్చి సమస్యను అడిగి తెలుసుకున్నారు. నగరంలోని రెండో పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన భామని సవిత తన సమస్యను విన్నవించడానికి సోమవారం సీపీ కార్యాలయానికి వచ్చి గేటు వద్దనే వేచిఉంది. గమనించిన సీపీ సాయిచైతన్య ఆమె వద్దకు వచ్చి సమస్యను అడిగి తెలుసుకున్నారు. అదనపు కట్నం కోసం తనను భర్త వేధింపులకు గురిచేస్తున్నాడని ఆమె సీపీకి తెలిపింది. సీపీ స్పందించి, సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని మహిళా పోలీస్ స్టేషన్‌కు ఆదేశాలు జారీ చేశారు.

నిలకడగా ఎస్సారెస్పీ నీటి మట్టం




బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లోకి ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న ఇన్‌ఫ్లో, ప్రాజెక్ట్ నుంచి ఔట్‌ఫ్లో సమానంగా ఉండటంతో ప్రాజెక్ట్ నీటి మట్టం నిలకడగా ఉంది. ప్రాజెక్ట్‌లోకి ఎగువ ప్రాంతాల నుంచి 608 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. ప్రాజెక్ట్ నుంచి కాకతీయ కాలువ ద్వారా 100 క్యూసెక్కులు, మిషన్ భగీరథ ద్వారా 231, ఆవిరి రూపంలో 277 క్యూసెక్కుల నీరుపోతోంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 1091(80.5 టీఎంసీలు) అడుగులు కాగా సోమవారం సాయంత్రానికి ప్రాజెక్ట్‌లో 1068.60(21.02 టీఎంసీలు) అడుగుల నీటి నిల్వ ఉందని ప్రాజెక్ట్ అధికారులు పేర్కొన్నారు.

ఖర్గేకు శుభాకాంక్షలు తెలిపిన షబ్బీర్ అలీ



కామారెడ్డి టౌన్ : అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గేకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఖర్గేను సోమవారం ఢిల్లీలోని ఆయన నివాసంలో షబ్బీర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు.

డెంగీ పంజా..



- జిల్లాలో విజృంభిస్తున్న విష జ్వరాలు
- హైరిస్క్ పీహెచ్‌సీలుగా ముదక్‌పల్లి, పోతంగల్, మోస్రా గుర్తింపు
- ప్రత్యేక వైద్య శిబిరాల ద్వారా అవగాహన, చికిత్సలు

నిజామాబాద్ నాగారం: జిల్లాలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. డెంగీ కేసులు పెరుగుతున్నాయి. వైద్యశాఖ అధికారులు ఫీవర్ సర్వే చేపడుతూ బాధితులను గుర్తించి చికిత్స అందిస్తున్నారు. ఎక్కడైనా డెంగీ పాజిటివ్ ఉంటే చుట్టూ 100 కుటుంబాల్లో ప్రత్యేక సర్వేతో పాటు, ఆరోగ్య అవగాహన శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్స అందిస్తున్నారు. అయినా కొన్ని పీహెచ్‌సీ, గ్రామాల పరిధిలో డెంగీ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి.

పెరుగుతున్న కేసులు..

జిల్లాలోని 27 పీహెచ్‌సీలు, 7 సీహెచ్‌సీ, 10 అర్బన్ హెల్త్ సెంటర్లు, ఆర్మూర్ ఏరియా ఆస్పత్రి, బోధన్ జిల్లా ఆస్పత్రితో పాటు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో క్రమంగా వైరల్ ఫీవర్‌తోపాటు డెంగీ కేసులు పెరుగుతున్నాయి. చిన్నాపెద్ద తేడా లేకుండా జ్వరం, దగ్గు, జలుబుతో బాధపడుతున్నారు. వాతావరణంలో వచ్చిన మార్పులతో ప్రతి ఇంట్లో ఒకరు జ్వర బాధితులున్నారు. ముఖ్యంగా వైరల్ ఫీవర్‌తో బాధపడే వారి సంఖ్య ఎక్కువైంది. దీనికి తోడు డెంగీ పంజా విసురుతోంది. జ్వరం రెండు, మూడు రోజులుగా తగ్గకపోవడంతో టెస్టులు చేస్తే డెంగీ కేసులుగా నమోదు అవుతున్నాయి.

హైరిస్క్ పీహెచ్‌సీలు..

జిల్లాలో డెంగీ కేసులు పెరుగుతున్న దృష్ట్యా కేసులున్న గ్రామాలను హైరిస్క్ పీహెచ్‌సీలుగా గుర్తించి ప్రత్యేక చికిత్స అందిస్తారు. ప్రస్తుతం జిల్లాలో ముదక్‌పల్లి, పోతంగల్, మోస్రా, నగరంలోని చంద్రశేఖర్‌కాలనీ పీహెచ్‌సీల పరిధిలో డెంగీ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. ఒక్క మోపాల్ మండలంలోని ముదక్‌పల్లి పీహెచ్‌సీ పరిధిలో జూన్‌లో 07, జూలైలో 09, పోతంగల్ పరిధిలో జూన్‌లో 2, జూలైలో 5, మోస్రా పరిధిలో జూన్‌లో 3, జూలైలో 03, నగరంలోని చంద్రశేఖర్‌కాలనీ పరిధిలో జూలైలో 4 కేసులు నమోదు అయ్యాయి. ముదక్‌పల్లి పీహెచ్‌ పరిధిలోని కాల్పోల్ గ్రామంలో 7 డెంగీ కేసులు నమోదు కావడం మరింత కలవర పెడుతోంది. జిల్లాలో ఎక్కడ డెంగీ పాజిటివ్ కేసులు నమోదైనా వెంటనే వైద్యారోగ్యశాఖ అధికారులు ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రజలకు అవసరమైన పరీక్షలు చేసి మందులు ఇస్తున్నామని చెబుతున్నారు.

జీజీహెచ్‌లో నమోదైన కేసులు

నెల	డెంగీ కేసులు	వైరల్ ఫీవర్
జూన్	03	428
జూలై	09	523
జిల్లాలోని పీహెచ్‌సీల్లో..		
జూన్	23	198
జూలై	38	246

'ప్రయివేట్' దోపిడీ..

జిల్లాలోని పలు ప్రయివేట్ ఆస్పత్రుల్లో నిబంధనలకు విరుద్ధంగా డెంగీ ర్యాపిడ్ టెస్టులు చేస్తున్నారు. డెంగీ అనేది కేవలం ఎలీసా టెస్ట్ ద్వారానే నిర్ధారణ అవుతుంది. ఎలీసా టెస్ట్ కేవలం జీజీహెచ్ ఆవరణలోని టీ-హబ్‌లో మాత్రమే ఉంది. కానీ ప్రయివేట్ ఆస్పత్రులు కేవలం డబ్బులు దండుకోవడానికే ర్యాపిడ్ టెస్టులు చేస్తున్నారు. డెంగీ పాజిటివ్ వచ్చినట్లు చూపి రోగులను అడ్మిట్ చేసుకొని చికిత్స అందిస్తున్నారు.



ముదక్‌పల్లిలోని వైద్యశిబిరంలో బాధితులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రాజశ్రీ



చర్యలు తీసుకుంటున్నాం..

జిల్లాలో గత నెలతో పోలిస్తే ఈ నెలలో డెంగీ పాజిటివ్ కేసులు పెరిగాయి. ఎక్కడ డెంగీ నమోదు అయినా ఆ ప్రాంతంలో ప్రత్యేక సర్వేతో పాటు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నాం. ప్రయివేట్ ఆస్పత్రుల్లో డెంగీ ర్యాపిడ్ టెస్ట్ చేసి డెంగీ పేరుతో చికిత్స చేస్తున్నట్లు తెలిసినా, ఫిర్యాదులు వచ్చినా చర్యలు ఉంటాయి. టీహబ్‌లో మాత్రమే ఎలీసా టెస్ట్ ద్వారా డెంగీ పాజిటివ్ నిర్ధారణ అవుతుంది. ప్రజలు కూడా అవగాహనతో ఉండి ప్రశ్నించాలి. ఎప్పటికప్పుడు తనిఖీలు చేయిస్తున్నాం. వైద్య సిబ్బంది అందరూ ప్రజలకు అందుబాటులో ఉండాల్సిందే.

– డాక్టర్ రాజశ్రీ, డీఎంహెచ్‌వో, నిజామాబాద్

పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించాలి

- కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి
- కాల్పోల్ తండాలో పర్యటన



కాల్పోల్ తండాలో పరిసరాలను పరిశీలిస్తున్న కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

మోపాల్ (నిజామాబాద్ రూరల్): పరిసరాల శుభ్రత పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పక్కాగా అమలయ్యేలా చూడాలని అధికారులను కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ కూడా జ్వరాలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. మండలంలోని కాల్పోల్ తండాను కలెక్టర్ సోమవారం సందర్శించారు. తండాలో పలువురికి జ్వరాలు సోకిన నేపథ్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. జ్వరాలు, ఇతర అనారోగ్య కారణాలతో అస్వస్థతకు గురైన వారికి మెరుగైన చికిత్సలు అందించాలని సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే స్థానికులు వైద్య శిబిరంలో తగిన చికిత్సలు పొందేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా తండాలోని ఆయా నివాస ప్రాంతాలను సందర్శిస్తూ, స్థానికంగా నెలకొని ఉన్న పరిస్థితులను పరిశీలించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని స్థానికులకు సూచించారు. జిల్లా మలేరియా నియంత్రణ అధికారి తుకారాం, డీపీవో శ్రీనివాస్, మోపాల్ ఎంపీడీవో రాములు, ఎంపీవో కిరణ్ తదితరులు ఉన్నారు.

సోయా తగ్గింది.. మొక్కజొన్న పెరిగింది

- గత సీజన్‌లో సోయా ధర తగ్గడంతో పంట సాగు విస్తీర్ణం తగ్గించిన రైతులు
- 15 వేల ఎకరాలు ఎక్కువ విస్తీర్ణంలో సాగవుతున్న మొక్కజొన్న

మోర్తాడ్(బాల్కొండ): జిల్లాలో సోయా పంట సాగు విస్తీర్ణం తగ్గించిన రైతులు మొక్కజొన్నకు మొదటి ప్రాధాన్యత ఇచ్చారు. సోయా కంటే మొక్కజొన్న 15 వేల ఎకరాల్లో అదనంగా సాగు అవుతుండటమే ఇందుకు నిదర్శనం. ఈ వర్షాకాలం సీజన్‌లో మొక్కజొన్న 47 వేల ఎకరాల్లో సాగు అవుతుండగా సోయా మాత్రం 32 వేల ఎకరాలకు పరిమితమైంది. సోయా గింజలకు గత సీజనులో ఆశించిన ధర లభించలేదు. క్వింటాలుకు రూ.5 వేలకు మించి ధర దక్కకపోవడంతో సోయా సాగు విస్తీర్ణంను రైతులు తగ్గించారు. మక్కలకు క్వింటాలుకు రూ.2వేల నుంచి రూ.2,300ల వరకు ధర లభించడం మొక్కజొన్న సాగు విస్తీర్ణం పెరగడానికి కారణమైంది.

మక్కకు మనచోట డిమాండ్..

సోయా పరిశ్రమలు మన రాష్ట్రంలో ఎక్కువగా లేకపోవడంతో పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి చేయాల్సి ఉంది. మక్కలను పౌల్ట్రీ పరిశ్రమ, బిస్కెట్‌ల తయారీలో విరివిగా వినియోగిస్తారు. మక్కలకు మన చోటనే డిమాండ్ ఉండటంతో మొక్కజొన్న సాగు విస్తీర్ణం గతంలో కంటే పెరగడానికి అవకాశం ఏర్పడింది. ఒక ఎకరానికి మొక్కజొన్న దిగుబడి 25 క్వింటాళ్ల వరకు వస్తుండగా, సోయా మాత్రం 10 క్వింటాళ్ల నుంచి 12 క్వింటాళ్లే లభిస్తుంది. మక్కలకు మార్కెట్‌లో డిమాండ్ ఎప్పుడూ ఉండటంతో మొక్కజొన్న సాగుకే రైతులు మొగ్గుచూపుతున్నారు.



వేల్పూర్ మండలం అంక్సాపూర్ శివారులో సాగవుతున్న మొక్కజొన్న

సోయా ధర తగ్గడంతోనే..



సోయా పంటకు గతంలో కంటే తక్కువ ధర లభిస్తుంది. ధర తగ్గిపోవడంతో సోయా సాగు చేయడంపై రైతులు ఆసక్తి చూపడం లేదు. సోయా కంటే మక్కలకు డిమాండ్ ఏర్పడటంతో మొక్కజొన్న సాగుకే రైతులు ఇష్టపడుతున్నారు.

– రొక్కం మురళి, విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్, తిమ్మాపూర్

సన్నబియ్యంతో రేషన్ కార్డుకు డిమాండ్

- ఈ నెల 25 నుంచి అన్ని మండల కేంద్రాల్లో పంపిణీ చేపట్టాలి
- యూరియా నిల్వలు పక్కదారి పట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలి
- భారీ వర్షాలపై అప్రమత్తంగా వ్యవహరించాలి
- కలెక్టర్లతో వీసీలో సీఎం రేవంత్‌రెడ్డి

నిజామాబాద్ అర్బన్: గతంలో రేషన్ షాపులు, సరుకులపై ప్రజల్లో అంతగా ఆసక్తి ఉండేది కాదని, ప్రస్తుతం సన్న బియ్యం పంపిణీతో రేషన్ కార్డులకు విపరీతమైన డిమాండ్ పెరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఇందులో భాగంగానే ఈ నెల 25 నుంచి వచ్చే నెల ఆగస్టు 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి సోమవారం ఆయన, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తదితరులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రేషన్ కార్డుల పంపిణీ, సాగునీటి వనరులు, ఎరువుల పంపిణీ పర్యవేక్షణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ తదితర అంశాలపై కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. సీఎం మాట్లాడుతూ.. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాల్లో శాసనసభ్యులు, జిల్లా ఇన్‌చార్జి మంత్రులు విధిగా పాల్గొనాలని సూచించారు. అలాగే ప్రతి మండలంలో కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు పాల్గొనాలన్నారు. వర్షాల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా రైతులను, వివిధ వర్గాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలన్నారు. పోలీస్ కమిషనరేట్లకు సంబంధించిన ఉన్నతాధికారులు కూడా క్షేత్రస్థాయిలో ఉంటూ పరిస్థితులను పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాల్లో పిడుగుపాటుతో జరిగే నష్టాల వివరాలు సత్వరమే నమోదు చేస్తూ, బాధిత కుటుంబాలకు పరిహారం అందేలా చూడాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్లకు సూచించారు. పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆస్పత్రులను కలెక్టర్లు ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు. గత సీజన్‌లో 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచిందని, ఈసారి కూడా రైతులకు సాగు నీరు ఇతర సౌకర్యాలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. యూరియా నిల్వలకు సంబంధించి ప్రతి ఎరువుల దుకాణం దగ్గర స్టాక్ వివరాలను బోర్డుపై తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎరువుల కొరత ఉన్నట్లు కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, నిజానికి రాష్ట్రంలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా సహా ఇతర ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. యూరియా నిల్వలను ఇతర వ్యాపార అవసరాలకు మళ్లించకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎరువుల పంపిణీకి సంబంధించి ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలన్నారు. వీసీలో కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



వీసీలో పాల్గొన్న కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, అడిషనల్, అదనపు కలెక్టర్లు, అధికారులు

వసతి గృహాలు, గురుకులాల్లో అభద్రతా భావం

దాడులు.. ర్యాగింగ్‌లు.. ఆత్మహత్యలు..

- తరుచూ చోటుచేసుకుంటున్న ఘటనలు
- విద్యార్థులపై కొరవడిన పర్యవేక్షణ
- ఆందోళన వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు



ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల క్షేమం, భద్రత కన్నా, ప్రమాదకర పరిస్థితులే చోటు చేసుకుంటున్నాయి. విద్యార్థులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడమే కాకుండా మానసిక ఒత్తిడి, ర్యాగింగ్ వల్ల ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు దాపురిస్తున్నాయి. నిత్యం పర్యవేక్షణ చేయాల్సిన వార్డెన్లు, అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంతోనే ఇలాంటి పరిస్థితి నెలకొందని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నేతలు పేర్కొంటున్నారు.

నిజామాబాద్ అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాలయాలతో పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతోంది. అయితే అక్కడక్కడా చోటుచేసుకుంటున్న అవాంఛనీయ ఘటనలతో విద్యార్థుల్లో అభద్రతాభావం నెలకొంటోంది. విద్యాబోధన, పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులు గొడవలు పడుతూ ప్రాణాలు తీసుకునే పరిస్థితులు ఎదురవుతున్నాయి. కొన్ని ప్రాంతాలలో వసతి గృహ అధికారులపై దాడులు చేసిన ఘటనలు జిల్లాలో వెలుగుచూస్తున్నాయి. వీటన్నింటికీ వసతి గృహాలపై సరైన పర్యవేక్షణ లేకపోవడం, సంబంధిత అధికారులు స్థానికంగా ఉండకపోవడమే ప్రధాన కారణాలుగా తెలుస్తోంది.

అందుబాటులో ఉండని వార్డెన్లు

జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు పూర్తిగా అదుపుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు వసతి కల్పించి విద్యాబోధన అందించడం వీటి ముఖ్య ఉద్దేశం. కాగా ప్రస్తుతం వీటి నిర్వహణ తీరు అనేక విమర్శలకు దారితీస్తోంది. చాలా ప్రాంతాలలో వార్డెన్‌లు నిత్యం అందుబాటులో ఉండక, హాస్టల్‌లోని సీనియర్ వంటమనిషి లేదా సీనియర్ విద్యార్థికి బాధ్యతలు అప్పజెప్పి గైర్హాజరవుతున్నారు. అలాగే జిల్లాలోని గురుకుల విద్యాలయాల్లో పర్యవేక్షణ లేక ర్యాగింగ్‌లు, జూనియర్ విద్యార్థులను సీనియర్లు వేధింపులకు గురిచేయడం వంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయి.

ఇన్‌చార్జి బాధ్యతలతో ఇక్కట్లు

ఒక్క వార్డెన్ రెండు కంటే ఎక్కువ వసతి గృహాలకు ఇన్‌చార్జిగా ఉంచడం వల్ల కూడా పర్యవేక్షణ లోపిస్తోంది. ప్రస్తుతం అర్గుల్ వసతిగృహం అధికారి భీంగల్ వసతిగృహం ఇన్‌చార్జిగా కొనసాగిస్తున్నారు. ఇతను ఈ రెండు ప్రాంతాలను సమన్వయం చేసుకొని వెళ్లిరావడం ఇబ్బందికరంగా ఉండడంతో సక్రమంగా విధులు నిర్వహించలేకపోతున్నారు. ఆర్మూర్‌లో ఇద్దరు వార్డెన్‌లు ఒక్కొక్కరు మూడు చొప్పున వసతి గృహాలకు ఇన్‌చార్జులుగా కొనసాగుతున్నారు. జిల్లా కేంద్రంలోనూ ఇద్దరు వార్డెన్‌లు రెండేసి వసతి గృహాలకు ఇన్‌చార్జి బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. దీనివల్ల ఇరువైపులా పర్యవేక్షణ చేయకలేక ఇబ్బంది పడుతున్నారు.

జిల్లాలో వెలుగుచూసిన ఘటనలు ఇవే..

- జిల్లా కేంద్రంలోని ఎస్టీ వసతి గృహంలో ఏడాది క్రితం విద్యార్థులు వసతి గృహం అధికారిపై దాడి చేశారు.
- జక్రాన్‌పల్లి మండలం మునిపల్లిలో కొనసాగుతున్న మైనారిటీ గురుకుల కళాశాలలో గతంలో విద్యార్థులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. మూడు రోజుల పాటు దాడులు జరుగగా, ఉన్నతాధికారులు ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసి ఇతరులకు బాధ్యతలు అప్పగించారు.
- డిచ్‌పల్లి మండలం ధర్మారంలోని బీసీ వసతి గృహంలో కొన్ని నెలల క్రితం జూనియర్ విద్యా ర్థులపై సీనియర్లు దాడి చేశారు. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో కేసు కూడా నమోదయింది.
- బోధన్ బీసీ వసతిగృహంలో విద్యార్థుల మధ్య గొడవలు జరిగి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఇందులో ఒక విద్యార్థి మృతి చెందాడు.
- నగర శివారులోని బర్దిపూర్ వద్ద ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాలకు గతంలోని ప్రిన్సిపాల్ నెలలో ఒకటి, రెండుసార్లు మాత్రమే వస్తుండేవారు. ఈక్రమంలో ఆయన అక్కడున్న సీనియర్ విద్యార్థులకు వంటమనిషి బాధ్యతలు అప్పగించారు. దీనివల్ల విద్యార్థుల మధ్య వివాదాలు జరిగి గొడవలకు దారితీసింది. ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో ఒక విద్యార్థి మృతి చెందాడు.
- నగరంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థుల మధ్య గొడవ జరుగగా, ఓ విద్యార్థి ర్యాగింగ్‌కు గురయ్యాడు. దీంతో అతడు ఆత్మహత్యాయత్నానికి కూడా పాల్పడ్డాడు.
- ఆర్మూర్‌లోని హాస్టల్‌లో శనివారం విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటనకు సీనియర్ విద్యార్థుల వేధింపులే కారణమనే ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడ ఉన్న అధికారులు సరైన పర్యవేక్షణ చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది.



చర్యలు తీసుకుంటాం..

గురుకుల పాఠశాలలు, కళాశాలలకు సంబంధించి రాత్రివేళ తప్పనిసరిగా ఇన్‌చార్జులను నియమిస్తాం. వారు ఖచ్చితంగా అందుబాటులో ఉండి విద్యార్థులను చూసుకోవాల్సిందే. వారు స్టడీ అవర్స్, భోజనం వంటి పనులు చేపడతారు, ఏ ఒక్కరు నిర్లక్ష్యం చేసిన చర్యలు తీసుకుంటాం.

– సత్యనాథ్‌రెడ్డి, జిల్లా బీసీ గురుకులాల కో–ఆర్డినేటర్

తనిఖీలు చేపడతాం..

జిల్లాలోని వసతి గృహాల పర్యవేక్షణను వార్డెన్లు నిత్యం పకడ్బందీగా చేపట్టాలి. వారు నిత్యం హాస్టళ్లకు వెళ్లాల్సిందే. లేదంటే చర్యలు తీసుకుంటాం. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పర్యవేక్షణ చేయాలి. అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది.

– రజిత, ఎస్సీ సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి

అధికారుల నిర్లక్ష్యం..

జిల్లాలో అధికారుల నిర్లక్ష్యం వల్లే వసతిగృహాల్లో ఇబ్బందులు వస్తున్నాయి. సరైన పర్యవేక్షణ లేకపోవడంతో విద్యార్థులను పట్టించుకునే వారు కరువయ్యారు. విద్యార్థుల్లో సీనియర్, జూనియర్ అనే విభేదాలు చోటుచేసుకుంటున్నాయి. చదువుకునే సమయంలో ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్నారు.

– రాజేశ్వర్, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి

వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించాలి

- ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఆర్మూర్: చదువులతో ఒత్తిడికి గురవుతున్న విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్మూర్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ పాఠశాలకు చెందిన గడ్డం సంతోష్ అనే ఇంటర్ విద్యార్థి రెండు రోజుల క్రితం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకోవడంతో సోమవారం ఎమ్మెల్యే వసతి గృహాన్ని పరిశీలించారు. ఆత్మహత్యకు గల కారణాలను ఉపాధ్యాయులు, సిబ్బంది, తోటి విద్యార్థులను అడిగి తెలుసుకొన్నారు. ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించి వసతి గృహంలోని సౌకర్యాలను, విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట గురుకుల పాఠశాల సిబ్బంది ఉన్నారు.

సాటిలేని మహాకవి దాశరథి

- సామాజిక న్యాయం కోసం కవులు పోరాడాలి
- తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్‌ వెన్నెల



మాట్లాడుతున్న వెన్నెల



దాశరథి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్‌ వెన్నెల, డీఈవో అశోక్‌, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత

నిజామాబాద్‌ రూరల్‌: 'నా తెలంగాణ కోటి రత నాల వీణ' అన్న దాశరథి మాట జిల్లా జైలు గోడలు దాటి బయటి ప్రపంచాన్ని చైతన్యపరిచి విశ్వవ్యాప్త మైందని, ఆయన సాటిలేని మహాకవి అని తెలం గాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్‌ వెన్నెల అన్నారు. నగరంలోని న్యూ అంబేడ్కర్‌ భవన్‌లో సోమవారం సాయంత్రం నిర్వహించిన దాశరథి శతజయంత్యుత్సవాలకు ఆమె హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు ర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తొలి దశ తెలంగాణ ఉద్యమంలో మహాకవి దాశరథి నిజాం నిరంకుశానికి ఎదురొడ్డి పోరాటం చేశారన్నారు. తాళం, గానంతో ప్రజల గుండెలను చైతన్యపరిచే వాడే నిజమైన కవి అని అన్నారు. కవులు ఎప్పుడూ ప్రజల కన్నీళ్లు తుడిచేలా ఉండా లన్నారు. తెలంగాణ యుద్ధనౌక, తన తండ్రి అయిన గద్దర్‌కు ఇచ్చిన మాట కోసం తాను సమసమాజ స్థాపన, ఓటు హక్కు విప్లవం కోసం అంతర్గతంగా పోరాడతానని అన్నారు. కాంగ్రెస్‌ ప్రభుత్వ హయాంలోనే కవులు, కళాకారులకు పేరు, ప్రతిష్టలు వచ్చాయన్నారు. రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోందని అందులో సామాజిక న్యాయం అనే పదం లేకుండా కొన్ని రాజకీయ శక్తులు చూస్తున్నాయని, దీనికోసం తాను నిశబ్ద విప్లవం చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ మలి దశ ఉద్యమంలో పనిచేసిన వారికి ఉద్యోగాలు ఇప్పించాలని కళాకారులు చైర్‌పర్సన్‌ వెన్నెలకు వినతిపత్రం అందజేశారు. దాశరథి జిల్లా అవార్డును ప్రముఖ కవి బీఎంబీకి అందజేశారు.



ప్రముఖ కవి బీఎంబీని సన్మానిస్తున్న వెన్నెల

వెన్నెలను డాక్టర్‌ కవితారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత సన్మానించారు. చివరగా వెన్నెల పాడిన విప్లవ గీతం ఆహుతులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో డీఈవో అశోక్‌, ప్రొఫెసర్‌ కనకయ్య, హెచ్‌ఎం సీతయ్య, కమిటీ సభ్యులు సిర్ప లింగం, కోనేరు సాయికుమార్‌ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్‌ వెన్నెలను సన్మానిస్తున్న డీఈవో అశోక్‌

అలరించిన దాశరథి సంగీత విభావరి



పురస్కారం పొందిన కవులు

నిజామాబాద్‌ రూరల్‌: సుమధుర పాటల కోవెల దాశరథి అని ప్రముఖ కవి వీపీ చందన్‌ రావు అన్నారు. సోమవారం రైల్వే స్టేషన్‌ సమీ పంలో ఉన్న గీతా భవన్‌లో స్వర సౌరభం ఆధ్వర్యంలో దాశరథి లలిత సినీ సంగీత విభావరి నిర్వహించారు. దాశరథి శతజయం తి వేడుకల్లో భాగంగా ఆయన రచించిన సుమారు 28 సినీ పాటలను గాయకులు ఆల పించినట్లు స్వర సౌరభం అధ్యక్షుడు అయా చితం నాగరాజు శర్మ తెలిపారు. అనంతరం పలువురు కవులకు పురస్కారాలు అందించి సన్మానించారు. కార్యక్రమంలో కాసర్ల నరేశ్‌ రావు, ప్రకాశ్‌, సముద్రాల రాంలు, వేముల శేఖర్‌, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సంక్షేమ వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో..

నిజామాబాద్‌ రూరల్‌: బ్రాహ్మణ సంక్షేమ వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం నగరం లోని ఖిల్లా జైలులో దాశరథి శతజయంతి వేడు కలు నిర్వహించారు. దాశరథి కవులకు, రచయి తలకు స్ఫూర్తి ప్రదాత అని బ్రాహ్మణ సంక్షేమ వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆర్‌ యుగంధర్‌ అన్నారు. జైలు గదిలో ఉన్న ఆయన విగ్రహానికి పూలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమం లో బ్రాహ్మణ సంక్షేమ వేదిక కార్యవర్గ సభ్యులు, మధుసూదన చారి, శ్రీనివాస చారి, చంద్రశేఖర్‌ శర్మ తదితరులు పాల్గొన్నారు.



దాశరథి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సభ్యులు

క్లుప్తంగా

చేప పిల్లల ఉత్పత్తిలో నిర్లక్ష్యం తగదు



బాల్కొండ: శ్రీరాంసాగర్‌ ప్రాజెక్ట్‌ వద్ద ఉన్న జాతీయ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రంలో చేప పిల్లల ఉత్పత్తిపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తు న్నారని కాంగ్రెస్‌ పార్టీ ఫిషరీష్‌ సెల్‌ జిల్లా అధ్య క్షుడు బోర్గాం శ్రీనివాస్‌ ఆరోపించారు. సోమవారం జాతీయ చేపపిల్లల కేంద్రాన్ని పరి శీలించారు. చేపపిల్లల ఉత్పత్తిపై ఏడీ నిజామ బాద్‌ పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటి వరకు 70 లక్షల స్పాన్‌ మాత్రమే ఉత్పత్తి చేశా రన్నారు. చేప పిల్లల ఉత్పత్తి పై నిర్లక్ష్యం వీడా లన్నారు. ఆయన వెంట గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు కస్పా శ్రీనివాస్‌, డీసీసీబీ డైరె క్టర్‌ వాసు, మత్స్యకారులు ఉన్నారు.

సీసీ కెమెరాల ప్రాధాన్యతను గుర్తించాలి



కామారెడ్డి క్రైం: నేరాల నియంత్రణ, కేసుల పరిశోధనలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలక మమని, ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాల ప్రాధాన్య తను గుర్తించాలని ఏఎస్పీ చైతన్యరెడ్డి అన్నారు. కామారెడ్డి మున్సిపల్‌ పరిధిలోని దేవునిపల్లి ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఏఎస్పీ సోమవారం ప్రారంభిం చారు. జీవధాన్‌ ఆస్పత్రి నుంచి వసుంధర వెం చర్‌ వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా 25 సీసీ కెమెరాలను వసుంధర వెంచర్‌ వారి సహ కారంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్ర మంలో రూరల్‌ సీఐ రామన్‌, దేవునిపల్లి ఎస్సై రంజిత్‌, సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులకు వీల్‌ చైర్ల పంపిణీ

కామారెడ్డి అర్బన్‌: పీపుల్‌ ఫర్‌ ఇండియా ఆధ్వర్యంలో మండలంలోని గర్గుల్‌లో రోటరీ క్లబ్‌ సహకారంతో నిర్వహించిన కార్యక్రమం లో రోటరీ క్లబ్‌ గవర్నర్‌ ఎస్వీ రాంప్రసాద్‌, అసి స్టెంట్‌ గవర్నర్‌ ఎం.జైపాల్‌రెడ్డిలు ఇద్దరు ది వ్యాంగులకు వీల్‌ చైర్లను పంపిణీ చేశారు. రో టరీ క్లబ్‌ ప్రతినిధులు శంకర్‌, కృష్ణహరి, రమ ణ,రాజనర్సింహారెడ్డి,శ్రీశైలం,నాగభూషణం, కాశీనాథం,దత్తాత్రి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి

- కలెక్టర్‌ వినయ్‌ కృష్ణారెడ్డి



వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్‌

మోపాల్‌: విద్యార్థినులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్‌ వినయ్‌ కృ ష్ణారెడ్డి నిర్వాహకులకు సూచించారు. మోపాల్‌ మండలంలోని కంజర్‌ శివారులో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్‌ కళాశా లను కలెక్టర్‌ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని విభాగాలను పరిశీలించారు. విద్యార్థి నుల కోసం తయారు చేస్తున్న మధ్యాహ్న భో జనాన్ని తనిఖీ చేశారు. స్టోర్‌ రూంలో నిల్వ ఉన్న బియ్యం, పప్పు, వంట నూనె ఇతర వంట సామా గ్రిని పరిశీలించారు. విద్యార్థినుల ఆరోగ్య స్థితిగ తులు, వారికి అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. అల్పాహారం, భోజనం రుచికరంగా ఉంటుందా లేదా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. కళాశాల తరగతి గదులు, పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అధ్యాపకులు, సిబ్బం ది ఉన్నారు.

పోగొట్టుకున్న డబ్బులు అందజేత



వృద్ధురాలికి పోగొట్టుకున్న నగదును అందజేస్తున్న ఆర్టీసీ అధికారి

నందిపేట్‌: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో రూ. 20 వేలు పోగొట్టుకున్న వృద్ధురాలికి పోలీసుల సమక్షంలో ఆ నగదును అందించిన ఆర్టీసీ అధికా రులు ఆదర్శంగా నిలిచారు. వివరాలిలా ఉన్నాయి. నందిపేట మండలం లక్కంపల్లికి చెందిన షాపురం సాయమ్మ డొంకేశ్వర్‌ మండలం దత్తపూర్‌లో ఉండే తన కుమార్తె వద్దకు వెళ్లి వ్యక్తిగత పనుల కోసం ఆమె నుంచి రూ. 20 వేలు డబ్బులు తీసుకొని సోమవారం మధ్యాహ్నం బయలు దేరింది. నంది పేట్‌ బస్టాండ్‌లో బస్సు దిగుతున్న సమయంలో సంచిలో నుంచి డబ్బులు పడిపోయాయి. ఇది గమ నించని ఆమె నడుచుకుంటూ వెళ్లి లక్కంపల్లి బస్సు కోసం బస్టాండ్‌లో కూర్చుంది. కాగా అదే సమయం లో బస్టాండ్‌లోకి వచ్చిన మాయపూర్‌ గ్రామానికి చెందిన గొల్ల చిన్నక్కకు ఆ డబ్బులు దొరికాయి. ఈ విషయాన్ని అక్కడే ఉండి గమనిస్తున్న మరో మహిళ డబ్బులు నావి అంటు గుంజుకునే ప్రయత్నం చేసింది. వెంటనే గొల్ల చిన్నక్క ఆ డబ్బు లను ఆర్టీసీ కంట్రోలర్‌ హనుమ దాస్‌కు ఇచ్చింది. దీంతో కంట్రోలర్‌ డబ్బులు దొరికిన విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు. స్పందిం చిన పోలీసులు అక్కడున్న ప్రయాణికులతో విచా రించారు. విషయం తెలుసుకున్న వృద్ధురాలు పోసాని ఆ డబ్బులు తనవే అంటూ పోలీసులకు చెప్పింది. పోలీసులు ఆమె కుమార్తెకు సమాచారం ఇవ్వడంతో ఆర్టీసీ అధికారులు వృద్ధురాలికి ఆ నగ దును అందజేశారు.

గంజాయి తరలిస్తున్న నలుగురి అరెస్ట్‌



పట్టుబడ్డ నిందితులతో పోలీసులు

ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలో గంజాయి తరలిస్తున్న నలుగురిని అరెస్టు చేసినట్లు మూడో టౌన్‌ ఎస్సై హరిబాబు సోమవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మూడో టౌన్‌ పీఎస్‌ పరిధిలోని రైల్వే వంతెన వద్ద ఎస్సై కిరణ్‌పాల్‌ పెట్రోలింగ్‌ నిర్వహిస్తుండగా ఓ కారు అనుమానాస్పదంగా తిరుగుతుండడాన్ని గమనించారు. వెంటనే కారును ఆపి అందులో తనిఖీ చేయగా 40 గ్రాముల ఎండు గంజాయి పట్టుబడిందని ఎస్సై తెలిపారు. ఇం దులో మహ్మద్‌ అబూకర్‌ సిద్ధిఖీ, సయ్యద్‌ సమీర్‌, షేక్‌ సైఫ్‌, నారిపోగు జాన్‌ పట్టుబడగా మరో ముగ్గురు కాషిఫ్‌, సన్నీ, బాబీ ఇర్ఫాన్‌ పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. తమ ఖర్చులు, విలాసవంత మైన ఖర్చుల కోసం సులభంగా డబ్బు సంపాదిం చాలనే ఆశతోనే గంజాయిని విక్రయిస్తున్నట్లు పట్టు బడ్డ నిందితులు ఒప్పుకున్నారని ఎస్సై తెలిపారు. ఇందులో ఇర్ఫాన్‌ తక్కువ ధరకు తెలియని వ్యక్తుల నుంచి గంజాయి కొనుగోలు చేసి, కొంత భాగం వినియోగించి, మిగిలిన గంజాయిని నిజామాబాద్‌, నిర్మల్‌ ప్రాంతాల్లో అధిక ధరలకు ఇతరులకు అమ్ముతుంటాడని పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జెండా బాలాజీ ఆలయంలో పూజలు



ఆర్మూర్‌టౌన్‌: ఆర్మూర్‌ పట్టణంలోని జెండా బాలాజీ ఆలయంలో సర్వసమాజ్‌ ప్రజా ఐక్య సమితి సభ్యులు సోమవారం జెండా జాతరకు సంబంధించిన బట్ట పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సర్వ సమాజ్‌ సభ్యులు మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా వస్తున్న ఆచారం ప్రకారం జెండా బాలాజీ ఆల యంలో జెండా జాతరకు సంబంధించిన బట్టపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. 26న చిన్న జెండా, 27న పెద్ద జెండాను ఆలయ ఆవరణలో ప్రతి ష్ఠించి తొమ్మిది రోజుల పాటు పూజలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్వ సమాజ్‌ అధ్యక్ష, కార్యదర్శులు కొట్టాల సుమన్‌, కర్తన్‌ దినేశ్‌, సర్వసమాజ్‌ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్‌

చికిత్స పొందుతూ ఒకరి మృతి



భిక్కనూరు: మండల కేంద్రంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ రాజవేణి రాజేందర్‌(53) సోమవారం వేకువజామున మృతి చెందాడు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ రాజేందర్‌ను కుటుంబీకులు మొదట కామారెడ్డి ఆస్పత్రికి తరలించగా వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలిం చారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. సాయంత్రం భిక్కనూ రులో అంత్యక్రియలు నిర్వహించారు.

యువకుడి అదృశ్యం



నవీపేట: మండలంలోని పొల్ద గ్రామానికి చెందిన చిన్నోళ్ల గణేశ్‌(35) అనే యువకుడు అదృశ్యమైనట్లు ఎస్సై వినయ్‌ సోమవారం తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గణేశ్‌ బతుకుదెరువు నిమిత్తం దుబాయికి వెళ్లగా గత నెలలో అతని తం డ్రి మృతి చెందడంతో స్వగ్రామానికి వచ్చాడు. ఈ నెల 4న తాను గల్ఫ్‌కు వెళ్తున్నట్లు చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. 15 రోజుల నుంచి ఎలాంటి ఫోన్‌ లేకపోవడంతో భార్య స్రవంతి జిల్లా కేంద్రంలోని ట్రావెల్స్‌ యజమానులను సంప్రదించింది. వారు సౌదీకి వెళ్లలేదని తెలు పడంతో కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయంలో చోరీ

లింగంపేట: మండలంలోని పోతాయిపల్లి శివారులో ఉన్న పెద్దమ్మతల్లి ఆలయంలో ఆదివారం రాత్రి చోరీ జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. పెద్దమ్మతల్లి మెడల ఉన్న మూడు బంగారు పుస్తెలు, హుండీలోని నగదును దుండగులు అపహరించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. చోరీ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసి నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

వే బిల్లు లేని సరుకు రవాణా ట్రక్కు పట్టివేత



డిచ్‌పల్లి: వే బిల్లు లేకుండా సరుకు రవాణా చేస్తున్న ట్రక్కును నిజామా బాద్‌ వాణిజ్య పన్నుల శాఖ అధికారులు పట్టుకుని డిచ్‌పల్లి పోలీస్‌ స్టేషన్‌లో ఉంచారు. ఏసీటీవో కరుణాకర్‌ తెలిపిన వివరాల ప్రకా రం.. విశ్వసనీయ సమాచారం మేరకు కామారెడ్డి నుంచి ఆదిలాబాద్‌ వైపు వెళ్తున్న ట్రక్కును డిచ్‌పల్లి మండలం బీబీపూర్‌ శివారు జాతీయ రహదారిపై వాణిజ్య పన్నుల శాఖ అధికారులు మూడు రోజుల క్రితం పట్టుకున్నారు. డ్రైవర్‌ వద్ద వే బిల్లు లేకపోవడంతో ట్రక్కుతో పాటు అతడిని డిచ్‌పల్లి పీఎస్‌కు తీసుకెళ్లి వారి కస్టడీలో ఉంచారు. సోమవారం వాణిజ్య పన్నుల శాఖ రాష్ట్ర కమిషనర్‌ ఆదేశాల మేరకు డిచ్‌పల్లి పీఎస్‌లో తమ సిబ్బందితో చేరుకున్న ఏసీటీవో ట్రక్కు సీల్‌ను తెరిచి అందులో రవాణా చేస్తున్న సరుకును తనిఖీ చేయగా రాజ్‌ నివాస్‌ పాన్‌ మసాల ప్యాకెట్లు బయటపడ్డాయి. సుమారు 200 బస్తాల్లో ఉన్న పాన్‌ మసాల ప్యాకెట్ల విలువను లెక్కించి వాటికి ఎంత మేరకు జీఎస్టీ అవుతుందో నిర్ధా రిస్తామన్నారు. అనంతరం జీఎస్టీ ఎగవేయడానికి వే బిల్లు లేకుండా సరుకు అక్రమ రవాణా చేస్తున్నందున జరిమానాగా సుమారు 200 శాతం జీఎస్టీ వసూలు చేస్తామని తెలిపారు. డబ్బులు చెల్లించేంత వరకు సరుకుతో పాటు ట్రక్కు డిచ్‌పల్లి పోలీసుల కస్టడీలోనే ఉంటుందన్నారు. డ్రైవర్‌ను ప్రశ్నించగా మధ్యప్రదేశ్‌ రాష్ట్రం ఇండోర్‌ నుంచి ఆదిలాబాద్‌కు వెళ్తున్నట్లు చెప్పాడని ఏసీటీవో పేర్కొన్నాడు. అయితే ఇండోర్‌ నుంచి నాగ్‌పూర్‌ మీదుగా నేరుగా ఆదిలాబాద్‌కు చేరుకునే అవకాశం ఉండగా హైదరాబాద్‌ మీదుగా ట్రక్కును ఆదిలాబాద్‌ కు తరలించడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

అప్పుల బాధతో ఆర్టీసీ డ్రైవర్‌ ఆత్మహత్య



రమేశ్‌కుమార్‌ (ఫైల్‌)

డిచ్‌పల్లి: మండలంలోని వెస్లీనగర్‌ తండాకు చెందిన ఆర్టీసీ డ్రైవర్‌ రాథోడ్‌ రమేశ్‌ కుమార్‌ (46) ఇంట్లో ఉరేసు కొని ఆత్మహత్య చేసుకు న్నట్లు ఎస్సై ఎండీ షరీఫ్‌ సోమవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్‌ ఆర్టీసీ డిపో–1లో రమేశ్‌కు మార్‌ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అతడికి భార్య సరోజ, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆదివారం సరోజ తీజ్‌ పండుగ కోసం తల్లిగారి ఊరు యాచారం తండాకు వెళ్లింది. రాత్రి భోజనం చేసిన తర్వాత రమేశ్‌ బెడ్‌ రూం కు వెళ్లి నిద్ర పోయాడు. సోమవారం ఉదయం 8 గంటలైనా కొడుకు బయటకు రాకపోవడంతో తల్లి కమల వెళ్లి చూడగా ఫ్యాన్‌కు ఉరేసుకొని కనిపించాడు. కుటుం బీకులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు తండాకు చేరుకుని వివరాలు సేకరించారు. తన ఇద్దరు పిల్లలకు పెళ్లిళ్లు చేయడం, పొలంలో నీళ్ల కోసం ఐదు బోర్లు వేయగా అవి ఫెయిల్‌ కావడంతో సుమారు రూ.10 లక్షల వరకు అప్పులయ్యాయి. అప్పుల బాధతో మనస్తాపానికి గురైన రమేశ్‌ ఉరే సుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తల్లి కమల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు పోలీసులు తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో మరొకరు..

కామారెడ్డి క్రైం: ఆర్థిక ఇబ్బందులతో ఒకరు చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు దేవునిపల్లి ఎస్సై రం జిత్‌ సోమవారం తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. రాజంపేటకు చెందిన గొడుగు సుధాకర్‌(30) వ్యవ సాయం చేస్తూ జీవిస్తున్నాడు. వ్యవసాయం, కుటుం బ అవసరాలకు కొంత కాలంగా చేసిన అప్పులు పెరిగాయి. దీంతో మనస్థాపంతో ఆదివారం సాయం త్రం కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసు కున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

మొరం టిప్పర్ల పట్టివేత



టాస్క్‌ఫోర్స్‌ పోలీసులు పట్టుకున్న మొరం టిప్పర్లు

డిచ్‌పల్లి: అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు టిప్పర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు డిచ్‌ప ల్లి ఎస్సై ఎండీ షరీఫ్‌ సోమవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమా చారం మేరకు డిచ్‌పల్లి మండలం సుద్దపల్లి శివా రులోని సీఎంసీ మెడికల్‌ కాలేజ్‌ సమీపంలో ఎలాం టి అనుమతి లేకుండా అక్రమంగా మొరం తరలి స్తున్న రెండు టిప్పర్లను టాస్క్‌ ఫోర్స్‌ పోలీసులు పట్టుకున్నారు. అనంతరం టిప్పర్లను డిచ్‌పల్లి పోలీ సులకు అప్పగించగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అధికార పార్టీకి చెందిన వాహనాల యజమాని టిప్పర్లను విడిపించుకునేందుకు జిల్లా స్థాయి నాయకులతో పైరవీలు చేసినా ఫలితం లేకుండా పోయిందని సమాచారం. స్థానిక పోలీసు లకు బదులు పోలీస్‌ కమిషనర్‌ ఆధ్వర్యంలోని టాస్క్‌ఫోర్స్‌ పోలీసులు టిప్పర్లను పట్టుకోవడంతో వాటిని విడిపించుకోలేక పోయినట్లు తెలుస్తోంది.

దారిదోపిడీకి పాల్పడిన నిందితుల అరెస్ట్‌



వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ చైతన్య రెడ్డి

కామారెడ్డి క్రైం: బైక్‌పై ఇంటికి వెళ్తున్న ఓ వక్తిని లిఫ్ట్‌ అడిగి దారి దోపిడీకి పాల్పడిన కేసులో నిందితు లను పోలీసులు సోమవారం పట్టుకొని అరెస్ట్‌ చేసి రిమాండ్‌కు తరలించారు. కామారెడ్డి ఏఎస్పీ కార్యా లయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ చైతన్య రెడ్డి వివరాలు వెల్ల డించారు. దోమకొండ మండలం చింతమాన్‌పల్లి గ్రామానికి చెందిన సార్ల చిన్న గంగయ్య శుక్రవారం సాయంత్రం వ్యక్తిగత పనులపై కామారెడ్డికి వచ్చాడు. ఓ కల్లు దుకాణంలో కల్లు సేవించిన సమ యంలో అక్కడే ఉన్న ఓ మహిళ అతనితో మాటలు కలిపి చింతమాన్‌పల్లి వెళ్లే దారిలో క్యాసంపల్లి వరకు తనకు లిఫ్ట్‌ ఇవ్వమని అడిగింది. చిన్న గం గయ్య సరేనని ఆమెను బైక్‌పై ఎక్కించుకుని పట్టణ శివారు దాటగానే ఓ చోట బైక్‌ ఆపమని అడిగింది. వెంటనే ఇద్దరు వ్యక్తులు అక్కడకు వచ్చి గంగ య్యను బెదిరించి అతని వద్ద ఉన్న రూ.28 వేలు లాక్కుని పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానం, ఇతర ఆధారాలతో నిందితులను పట్టణంలోని షబ్బీర్‌ అలీ కాలనీలో నివాసం ఉండే కడమంచి లక్ష్మి, షేక్‌ జావేద్‌, షేక్‌ అబ్బు లుగా గుర్తించారు. సోమవారం వారిని ఓ కాలనీ వద్ద అదుపులోకి తీసుకుని విచా రించగా నేరం అంగీకరించినట్లు ఏఎస్పీ తెలిపారు. నిందితులు గతంలోనూ మేడ్చల్‌, దేవునిపల్లి, తది తర పోలీస్‌ స్టేషన్‌ల పరిధిలో ఇలాంటి దారి దోపిడీ ఘటనలకు పాల్పడినట్లు పలు కేసులు ఉన్నాయని వెల్లడించారు. నిందితులను రిమాండ్‌కు తరలిస్తు న్నామని అన్నారు. కేసు చేధనలో చాకచక్యంగా వ్యవహరించిన పట్టణ ఎస్‌హెచ్‌వో నరహరి, సీసీ ఎస్‌ సీఐ శ్రీనివాస్‌, ఎస్సైలు ఉస్మాన్‌, వినయ్‌ సాగర్‌, సిబ్బంది రాజేందర్‌, గణపతి, నరేశ్‌, రాజు, భాస్కర్‌, కిషన్‌, శ్రావణ్‌, కమలాకర్‌ మైసయ్య లను ఏఎస్పీ అభినందించారు.

సైబర్‌ మోసం.. రూ. 1.35 లక్షలు పోగొట్టుకున్న మహిళ

ఖలీల్‌వాడి: నగరంలోని ఒకటో టౌన్‌ పరిధిలోని కుమార్‌గల్లీకి చెందిన ఓ మహిళ సైబర్‌ మోసానికి గురై రూ. రూ. 1.35 లక్షలు పోగొట్టుకున్నట్లు ఎస్‌హెచ్‌వో రఘుపతి సోమవారం తెలిపారు. మహిళ తన ఫోన్‌ చూస్తుండగా ఓ మెసేజ్‌ వచ్చింది. అందులో తాము సూచించిన హోటల్స్‌కు రేటింగ్‌ ఇస్తే ప్రతి నెల జీతం ఇస్తామంటు సదరు మహిళను నమ్మబలికారు. ఇది నమ్మిన ఆమె వారు మహిళ వాట్సాప్‌కు ఓ లింక్‌ను పంపారు. మహిళ లింక్‌ ఓపెన్‌ చేయడంతో ఆమె బ్యాంక్‌ ఖాతాలో ఉన్న రూ. 1.35 లక్షల నగదును సైబర్‌ మోసగాళ్లు అపహరించారు. మోసాన్ని గుర్తించిన మహిళ వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు. ప్రజలు సైబర్‌ మోసాలపై అప్రమ త్తంగా ఉండాలని, ఎవరైనా ఓటీపీలు పంపితే చెప్పొద్దని, ఫోన్లకు వచ్చే లింకులను ఓపెన్‌ చేయొద్దని సూచించారు.

పర్మళ్లలో..

లింగంపేట: మండలంలోని పర్మళ్ల గ్రామానికి చెందిన మరిపల్లి సాయాగౌడ్‌ సైబర్‌ మోసానికి గురై రూ. 30వేల500 పోగొట్టుకున్నట్లు ఎస్సై దీపక్‌కుమార్‌ సోమవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెం దిన సాయాగౌడ్‌కు ఫేస్‌బుక్‌లో ఇటీవల ముద్ర లోన్‌ యాడ్‌రావడంతో పాటు ఒక ఫోన్‌ నంబర్‌ వచ్చింది. దీంతో బాధితుడు దానిని ఓపెన్‌ చేయగా అందులో రూ. 15 లక్షల లోన్‌ అప్రూవల్‌ అని వచ్చింది. లోన్‌ కావాలంటే ముందుగా కొంత డబ్బు కట్టాలంటు సైబర్‌ మోసగాళ్లు సాయాగౌడ్‌కు సూచించారు. విడ దల వారిగా ఆయన రూ. 30,500 నగదును ఆన్‌లైన్‌లో వారికి పంపించాడు. చివరగా మరో రూ. 49వేలు పంపాలంటు చెప్పడంతో అను మానం వచ్చి కార్యాలయ అడ్రస్‌ చెప్పాలని బాధితుడు కోరాడు. వారు ఫేక్‌ అడ్రస్‌ చెప్పి ఫోన్‌ సేవలను నిలిపివేశారు. దీంతో తాను మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు వెం టనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

పెద్దకొడప్‌గల్‌: మండలంలోని శివాపూర్‌ గ్రామ శివారులో పేకాట స్థావరంపై దాడి చేసి నట్లు ఎస్సై అరుణ్‌కుమార్‌ తెలిపారు. వివ రాలిలా ఉన్నాయి. శివాపూర్‌ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో కలిసి సోమవారం మధ్యాహ్నం దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో నలుగు రిని అరెస్టు చేయగా వారి నుంచి రూ. 11వేల నగదు, నాలుగు సెల్‌ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో ఎవ రైనా పేకాట ఆడితే వారిపై చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.